ముంది సమురు రేటు పెరుగుతూ పోతోంది.. సమురు ఒక్కటే కాదు.. సహజ ఇంధనాల ధరలన్నీ పెరిగేవే తప్ప తగ్గేవి కావు. దీని ప్రభావం మనపైనే ఉంటుంది. మన ఇళ్లలో ఉపయోగించే విద్యుత్‌పై ఉంటుంది. ఎప్పుడైనా మన విద్యుత్ బిల్లులు పెరిగేవే తప్ప.. తగ్గేవి కావు. వాటిని తగ్గించుకోవటం ఎలా? ఇది చాలా మంది ముందు ఉంచే సమస్య.. దీనికి పరిష్కారంగా సాధ్యమైనన్ని విద్యుత్ పరికరాలు ఉపయోగించటమేనని కొందరు సూచిస్తారు. ఇది విద్యుత్ వినియోగాన్ని నియంత్రిస్తాయే తప్ప తగ్గించవు కదా.. ఇది మనుషులకు ఒక సమస్య మాత్రమే. మన ఇళ్లల్లో, అపార్ట్‌మెంట్‌లలో ఇలాంటి సమస్యలు ఎన్నెన్నో.. అలాంటి వాటికి పరిష్కారం కేవలం గ్రీన్ హోమ్స్ మాత్రమే అంటున్నారు సత్యవాణి గ్రీన్‌హోమ్స్ సంస్థ ఎండీ పి. సూర్య ప్రకాష్. పర్యావరణానికి ఎటువంటి హాని చేయని ఈ తరహా ఇళ్లను నిర్మించటం వెనుకున్న లక్ష్యాన్ని ఆయన "టాప్‌న్యూస్"కు వివరించారు.

సత్యవాణి గ్రీన్‌హోమ్స్ ఎండీ సూర్యప్రకాష్‌తో ఇంటర్వ్యూ

ప్రశ్న: గ్రీన్ హోమ్స్ లక్ష్యాలేమిటి?

జవాబు: పర్యావరణానికి జరిగే హాని బాహ్యాల వల్ల, మన ఉపయోగించే విద్యుత్ పరికరాల వల్లే ఎక్కువ జరుగుతుందని చాలా మంది భావిస్తుంటారు. కాని లెక్కలు తీస్తే- మొత్తం కాలుష్యంలో 56 శాతం నిర్మాణాల వల్లే జరుగుతుంది. వీటిలో మళ్లీ 39 శాతం శక్తి కారణంగా జరుగుతుంది. మళ్లీ ఇది

సమస్యలు పరిష్కరించే కొత్త ఇళ్లు!

కూడా రెండు రకాలు. మొదటిది మనం ఉపయోగించే విద్యుత్ మొదట్లోనే వాటి వల్ల జరిగేది.. రెండోది భవనాల్లో సామగ్రి, పద్ధతుల వల్ల జరిగేది. వీటిని బాగా తగ్గించటం మా గ్రీన్ హోమ్స్ లక్ష్యం.

ప్రశ్న: దీనిని ఎలా తగ్గిస్తారు?

జవాబు: నా లెక్కల ప్రకారం 1500 చదరపు అడుగులు ఉన్న ఒక ఫ్లాట్ వల్ల 600 టన్నుల కాలుష్య వాయువులు విడుదల అవుతాయి. వీటిని మొదట 300 టన్నుల వరకూ తగ్గిస్తాం. దీనికి మేము రెండు రకాల పద్ధతులు ఉపయోగిస్తున్నాం. మొదటిది తక్కువ విద్యుత్‌తో ఎక్కువ లాభం పొందటం. ఉదాహరణకు ఒక ఎదారికి ఒక ఇంటికి సగటున అరు కిలోవాట్ల విద్యుత్ అవుతుందనుకుందాం. దీనిని మూడు కిలోవాట్లకు తగ్గించగలిగితే చాలా ప్రయోజనం ఉంటుంది. ఇలా తగ్గించాలంటే కొన్ని ప్రత్యామ్నాయ మార్గాలను ఉపయోగించాలి. ఉదాహరణకు ఎయిర్‌కండీషనర్ల బదులుగా సెంట్రల్లీ ఎయిర్‌కూలింగ్‌ను ఉపయోగించటం వల్ల చాలా ప్రయోజనాలు ఉంటాయి. అదే విధంగా గీజర్లకు బదులుగా సోలార్ హీటర్లు పెట్టుకుంటే విద్యుత్ ఉపయోగం చాలా తగ్గుతుంది. వీటన్నింటితో పాటుగా లక్షలు ఆదాయానికి "కమ్యూనిటీ వాటింగ్" పద్ధతిని ఉపయోగించే చాలా లాభాలు ఉంటాయి. అమెరికా, యూరప్‌లలో ఈ పద్ధతి చాలా కాలంగా ఉపయోగిస్తున్నారు. మనం కూడా వాడటం వల్ల అనేక ప్రయోజనాలు చేకూరుతాయి. వీటన్నింటిని మేము అన్నోజిగూడాలో నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్స్‌లో అమలుచేస్తున్నాం.

ప్రశ్న: గ్రీన్‌హోమ్స్‌కు సంబంధించిన వివిధ విధానాల రూపకల్పన ఎక్కడి నుంచి వచ్చింది?

జవాబు: గ్రీన్ హోమ్స్‌కు సంబంధించిన మన దేశంలో కొన్ని విధివిధానాలు ఇప్పటికే అమలులో ఉన్నాయి. వాటి ఆధారంగా రేటింగ్స్ కూడా ఇస్తున్నారు. కాని వాటిలో సమూలమైన మార్పులు చేయాల్సిన అవసరం ఉంది. అమెరికాలోని విధివిధానాలనే మన దేశం ఉపయోగిస్తున్నారు. ఉదాహరణకు గ్రీన్‌హోమ్స్‌లో స్థానికంగా ఉపయోగించే సామగ్రిని ఉపయోగించాలని ఉంది. ఇక్కడ స్థానికంగా అంటే ఏమిటి? అనే ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. ప్రస్తుతం ఉన్న విధివిధానాల ప్రకారం 800 కిలోమీటర్ల దూరంలోపల ఉన్న ప్రాంతంలో దొరికేవన్నీ స్థానికమైనవే అని ఉంది. అమెరికాలో ఉన్న పరిస్థితులకు ఈ సూత్రం వర్తించవచ్చు. కాని మన పరిస్థితులకు సరిపోదు. అందుకే మనకు అనువుగా విధివిధానాలు రూపొందించాలని మేము సంబంధిత సంస్థకు ప్రతిపాదిస్తున్నాం.